# తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి

మాసబ్ ట్యాంక్, హైదరాబాద్-28

''తెలంగాణ కరిక్యులం డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ – వర్క్ షాప్''

## ఆహ్వానం

తేది. 21.02.2023

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్య నాణ్యతను పెంపొందించడంతోపాటు, విద్యార్థుల ఉపాధి నైపుణ్యాలను పెంపొందించేందుకు బ్రిటిష్ కౌన్సిల్‌తో పాటు వేల్స్‌కు చెందిన బెంగోర్ మరియు అబెరిస్ట్‌విత్ విశ్వవిద్యాలయాలతో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది.

తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి మరియు బ్రిటిష్ కౌన్సిల్ వారితో "తెలంగాణ కరిక్యులం డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్"పై ఫిబ్రవరి 22 & 23, 2023 తేదీలలో రెండు రోజుల వర్క్ షాపును సెస్ సెమినార్ హాల్, బేగంపేట్ హైదరాబాద్ నందు నిర్వహిస్తోంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్-ఛైర్మన్ గౌరవ శ్రీ బి. వినోద్ కుమార్ గారు, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొ. ఆర్. లింబాద్రి గారు, వైస్-ఛైర్మన్, ప్రొ. వి. వెంకట రామణ గారు, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీమతి వి. కరుణ, ఐ.ఎ.ఎస్ గారు, రాష్ట్ర రెవిన్యూ ముఖ్య కార్యదర్శి మరియు రిజిస్ట్రేషన్, కాలేజియేట్ మరియు టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీ నవీన్ మిట్టల్, ఐ.ఎ.ఎస్ గారు, అలాగే ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్, ప్రొ. డి. రవీందర్ గారు, కాకతీయ విశ్వవిద్యాలయం, వైస్-ఛాన్సలర్ ప్రొ. టి.రమేష్ గారు, అబెరిస్ట్‌విత్ విశ్వవిద్యాలయం, ప్రో వైస్-ఛాన్సలర్ ప్రొ. తిమోతి ఉడ్స్ గారు, బెంగోర్ విశ్వవిద్యాలయం, ప్రో వైస్-ఛాన్సలర్ ప్రొ. నికోలా కాలో గారు, బ్రిటిష్ కౌన్సిల్ డైరెక్టర్ సౌత్ ఇండియా గౌరవ శ్రీ. జనక పుష్పనాథన్ గారు మరియు ఇతర ప్రభుత్వ సీనియర్ అధికారులు, విషయ నిపుణులు మరియు స్టేక్ హోల్డర్స్ ఈ యొక్క వర్క్‌షాప్‌కు హాజరవుతున్నారు.

కావున మీరు తేది. 22.02.2023 ఉదయం 11.00 గం.లకు, సెస్ సెమినార్ హాల్, బేగంపేట్ నకు రాగలరని కోరుతున్నాము.

సం/-

డా.ఎన్. శ్రీనివాస రావు

సెక్రటరి,